ఒకే కథను రాసిన
ఆ ఇద్దరు రచయితలు
ఒకరికొకరు
తెలిసినా
తెలియనట్టు
ఎందుకున్నారు?

# సుస్మితా రమణమూర్తి కథ

## వినదగు నెవ్వరు చెప్పిన...

మధు అన్నయ్యని — వదినిని చూసొద్దావని ఎన్నేళ్ళనుంచో అనుకోడమే తప్పవెళ్ళిరావడం పడటంలేదు చక్రవర్తికి. మధు ఓ పల్లెటూరిలో వుంటున్నాడు. తమ్ముడంటే ఎంతో అభిమానం మధుకి. మధూయే వీలు కల్పించుకుని తమ్ముణ్ణి చూసిపోడం జరుగుతోంది గాని — సిటీ జీవితానికి అలవాటుపడిన చక్రవర్తికి ఓనాల్రోజులు పల్లెజీవితం గడపాలంటే అదోలా ఫీలవుతుండటంవల్ల ఎప్పటికప్పుడు బద్ధకంచేస్తున్నాడు.

'వచ్చేవారంలో ఎలాగూ సెలవులున్నాయి కాబట్టి — ఈసారి తప్పకుండా అన్నయ్య, వదినల్ని చూసి రావాలి!' — అని గట్టిగా నిర్ణయం తీసుకున్నాడు చక్రవర్తి.

* * *

యలమంచిలిలో పిల్లలతోను భార్యతోను బస్సుదిగిన చక్రవర్తి రిక్షావాణ్ణి పిలుద్దామనుకుంటున్నంతలో —'' ఏంట్సార్, ఎక్కడికి పోవాలి?'' అంటూ ఓరిక్షావాడు ప్రత్యక్షమయ్యాడు — వారిముందు.

''నారాయణపురంకి వస్తావా?'' చక్రవర్తి.

''ఫైవ్ రుపీస్ ఇప్పించండి'' రిక్షావాడు.

''నీకు ఇంగ్లీషుకుడా వచ్చా!?..



ఎడ్యుకేటెడ్ రిక్షాపుల్లర్ నన్నమాట"? చక్రవర్తి ఆశ్చర్యపోతూ పిల్లలతో రిక్షా ఎక్కి కూర్చున్నాడు. భార్య సుమిత్ర తన పక్కన కూర్చుంది.

"యస్సార్! రిక్షావాడికి ఇంగ్లీషు రాకూడదని రూలేమి లేదుకదండీ. ఈరోజుల్లో డిగ్రీరాయుళ్ళే రిక్షాలు లాగుతున్నారని మన వార్తాపత్రికలు చేస్తున్న

రోదన మీరు వినలేదా సార్?... అలాంటప్పుడు ఆఫ్టరాల్ ఇంటర్ ఫెయిలైన వాలాంటోడు రిక్షాలాగటంలో ఆశ్చర్యమేవుంది సార్? కోటి విద్యలు కూటి కోసమే కదా?''

రిక్షావాడు రిక్షా తొక్కుతూ కబుర్లవర్షం కురిపించేస్తుంటే చక్రవర్తి మరింత ఆశ్చర్యపోసాగాడు.

''అఫ్‌కోర్స్! పేపర్లకబుర్లు వాస్తవాలేనని నిన్ను చూస్తుంటే తెలుస్తోంది. ఇంటర్‌దాకా చదివినవాడివి మళ్లీ పరీక్షకట్టి ఏదైనా ఉద్యోగం సంపాదించుకోడానికి ప్రయత్నం చేయలేకపోయావా?''

''నా చదువేమో ఇంటర్‌తో చెట్టెక్కేసింది. మళ్ళీ పరీక్షకు వెళ్దావమకుంటున్నంతలో వాన్నగారు హరీమన్నారు. నా బతుకు నేనే బతకాల్సిన పరిస్థితి ఏర్పడ్డంతో విశాఖలో ఉద్యోగం కోసం నానా యాతనపడడం జరిగింది గాని ప్రయోజనం లేకపోయింది. ఒకప్పుడు దర్జాగా రిక్షా ఎక్కి తిరిగిన నేనే తప్పనిసరై విశాఖలోనే రిక్షాపుల్లర్‌గా మారిపోయాను.''

''నీ ఉద్యోగ ప్రయత్నం మా సిటిలో చేశావన్నమాట? అక్కడే రిక్షావాళ్ళకి బాగా గిట్టుబాటవుతుంది కదా? ఇక్కడికి వచ్చేశావేం?''

''చేతికి అందే డబ్బు గురించే మీలాంటివాళ్ళు ఆలోచిస్తారుగాని సిటిలో చేతికొచ్చే రూపాయలకు — జరుగుబాటుకి మధ్యవుండే సంబంధం గురించి ఆలోచించరు...''

''ఏవండీ! ఈ పత్రికవాళ్ళు కథలపోటీ పెట్టారండీ! మొదటి బహుమతి మూడువేల రూపాయలు! మంచి కథ రాసి పంపించండి.'' చక్రవర్తి భార్యరిక్షావాడి మాటలకు అడ్డుతగులుతూ తన చేతిలోంచి పుస్తకం చూపించింది.

''అలాగే ఓకథ రాసి పంపుదాం.'' చక్రవర్తి.

''ఏవిట్సార్!?... మీరు కథలు రాస్తుంటారా!?.. మీ పేరేవిట్సార్?'' రిక్షావాడి కుతూహలంకి — ఆసక్తికి చక్రవర్తిలో గర్వం తొంగి చూసింది.

''చక్రవర్తి —అన్నపేరుతో సుమారు మూట యాభైకథలు అచ్చయ్యాయ్. ఎప్పుడైనా చూశావా?''

''ఈ రాజుకి కథలంటే చాలా పిచ్చండీ! మీకథలు చాలా చదివాను. చాలా బాగా రాస్తారండీ మీరు. మిమ్మల్నిలా కలిసినందుకు నాకు చాలా సంతోషంగా వుంది?''

రాజు మాటలకు తృప్తిగా నవ్వుకున్నాడు చక్రవర్తి.

''సిటీ జీవితంలోని సాధకబాధకాలు సామాన్య మానవుడి దగ్గర్నుంచి ఆఫీసర్ దాకా ఎలావుంటాయో — రచయితగా మీరుబాగా ఆకళింపు చేసుకోగలిగివుండి కూడా రిక్షావాళ్ళు బాగా సంపాదించేస్తున్నారని ఎలా అనుకుంటున్నారండీ?''

రాజుప్రశ్న చక్రవర్తిని కొన్ని క్షణాలు

ఆలోచించేలా చేసింది. చికాకు పడేలాచేసింది.

"బాగా సంపాదించేవాళ్ళని చాలామందిని చూశాను మా సిటీలో. ఏంప్రయోజనం? సాయంత్రవయ్యే సరికి సంపాదనలోమూడోవంతు తాగేస్తుంటారు."

"అంతా అలాంటివారే వుండరు కదండీ?"

"ఆఫ్‌కోర్స్! బాధ్యత తెల్సినవాళ్ళు తాగుడు అలవాటు లేనివాళ్ళు జాగ్రత్తగా వుంటారనుకో. అద్సరే సిటీలో వుండేటప్పుడు రోజుకి ఎంత సంపాదించేవాడివి?"

"ఓ రోజు యాభయ్! మరో రోజునలభై ఇంకోరోజు ముప్ఫయ్... బేరాల్ని బట్టి కదా?"

"ఇక్కడెంత సంపాదిస్తున్నావ్?"


"చుట్టుపక్కల పల్లెటూళ్ళనుంచి యలమంచిలికి పనిమీద చాలామంది వస్తుంటారు. మీలాంటి సిటీబాబులు సరేసరి! పల్లెల్లో కాస్తవున్నవాళ్ళ పిల్లలు రోజూ యలమంచిలి హైస్కూలుకి వస్తూ పోతుంటారు. అలాంటి పెర్మనెంట్ ఖాతాలు ఓ మూడున్నాయ్. మామూలుగా రోజూ ఓ ఇర్వైదాకా సంపాదిస్తున్నాను."

"రోజూవారీ సంపాదన అక్కడికంటే ఇక్కడ తక్కువ కదా? అక్కడ దర్జాగా బతకొచ్చుగా?"

"సిటీ జీవితం నాదృష్టిలో ఓ రంగు ప్రపంచం! నిశితంగా ఆలోచిస్తే మీకే తెలుస్తుంది. ఊహ వేరు - జీవితం వేరు కాబట్టి నా అనుభవం చెబ్తాను వినండి."

చక్రవర్తి ఆసక్తిగా వినసాగాడు.

"రూపాయి విలువ సిటీల్లోను పట్నాల్లోను - పల్లెల్లోనుఒక్కటి కాదు.



ఉదాహరణకి మీ ఊర్లో సింగిల్‌రూం అద్దె మాటయాభైకి పైనే కదా? పట్నంలో అయితే కొంచెం తగ్గుతుంది. పల్లెల్లో మరింత తగ్గుతుంది. మీ సిటీలో వుండేటప్పుడు పూరిపాకకే ఎనభై రూపాయలు ఇచ్చేవాణ్ణి. మాపల్లెలో నాకు స్వంతపాకుంది కాబట్టి అద్దె బెడదలేదు. కూరగాయలు పండించుకుంటున్నాం కాబట్టి ఆ ఖర్చు మిగులు, కావాల్సివచ్చినా తాజావి మీ కంటే మాకు తక్కువధరలోన సప్లయ్. నీళ్ళు కల్తీపడనిపాలు మీకంటే మాకు తక్కువ ధరలో దొరుకుతాయ్. మీ బజార్లకంటే చాలా చౌగ్గా ఇంటికి కావాల్సిన సరుకులు సంతల్లో వారం వారం కొనుక్కుంటాం. వాతావరణ కాలుష్యం పల్లెల్లో చాలా తక్కువ కాబట్టి డాక్టర్ల అవసరం అంతంత మాత్రం మాకు. మీకంటే మా ఆరోగ్యం బాగుంటుంది. ఇలా ఆలోచిస్తే చాలా విషయాల్లో పల్లె బ్రతుకులోని సుఖం సిటీలోలేదు."

"అంతా నీలా విశితంగా ఆలోచించగలిగితే ఎవరి బ్రతుకు వారు స్వయంకృషితోపల్లెల్లోనో — పల్లెలకు దగ్గర్లో వున్న పట్నాల్లోనో బ్రతగ్గలరు. అంతా రంగుటద్దాల్లోంచి సిటీ జీవితాన్ని చూడ్డం వల్లే పల్లెలనుంచి సిటీలకు వలస పోతున్నారంతా. మాకంటే మీకు ఆదాయం తక్కువైనా తృప్తిగా — గుట్టుగా బ్రతికేస్తున్నారు. ఇంతకీ నీదే ఊరు?"

"మాది సోమలింగపాలెం. యలమంచిలికి ఓ గంటలో నడిచి వెళ్ళిపోవచ్చు. అన్నివిధాల ఆలోచించిన మీదట సిటీకి గుడ్‌బై చెప్పేసి 'డిగ్నిటీ ఆఫ్ లేబర్' విలువను గుర్తించి రిక్షాయానం చేస్తూ సంతృప్తిగా బతికేస్తున్నాను." అంటూ రాజు మౌనం వహించాడు.

* * *

రిక్షారాజు కథనం ప్రకారం పల్లెప్రజలు సిటీలకు ఎగబ్రాకడం అవివేకమే! కొద్దో గొప్పో వ్యవసాయం వున్న వాళ్ళు కూడా సిటీలకు తరలిపోవడం దేనికి?

సిటీ జీవితానికి పల్లెజీవితానికి గల తారతమ్యం అనుభవపూర్వకంగా ఎంత బాగా చెప్పాడు?

ధరలు సిటీల్లో భగ్గుమంటుంటే — ఏడాదిలో రెండుసార్లయినా పెరిగే ఇంటద్దె భారంతో సిటీల్లో ఎంత సంపాదిస్తే మాత్రం ఏం లాభం?

నాలుగంకెల జీతం అందుకుంటే ఇదివరలోఎంతో గొప్ప!! ఇప్పుడు ఇంచుమించుగా అంత జీతం కళ్ళజూస్తున్నా, పరిమిత కుటుంబం కూడా గుట్టుగా అప్పులేకుండా బ్రతకడం కష్టమై పోతుంది.

రాజు జీవితాన్నే కథగా మలిస్తే ఎలా వుంటుంది?...

సామాజిక స్పృహగల మంచికథ పుడుతుంది.

చక్రవర్తి ఊహాలమంచే తన

'మనోఫలకంపై కథను చిత్రిస్తోంది.

* * *

"ఏమిట్రా, చక్రవర్తీ! కొత్తకథ రాస్తున్నావా?"

చక్రవర్తి మిత్రుడు సుందరం నవ్వుతూ అడిగాడు.

"కథ కాదురా! 'నేటి రచనల్లో సామాజికస్పృహ' అన్న విషయం మీద ప్రసంగ వ్యాసం రాస్తున్నాను. వచ్చేవారం మనూర్లో ఓ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో జరుగనున్న రచయితలసదస్సులో పాల్గొమని ఆహ్వానించారు. పేరున్న రచయితలంతా ఆ సభకి వస్తారు. అందుకే కాస్త కుస్తీ పడుతున్నాను"

"వెరీగుడ్! ఈ వారం పత్రికలో పడ్డ నీ 'త్రిశంకు స్వర్గం'కథ చాలా నేచురల్‌గా వుంది. ఇంతవరకూ నీవు రాసినకథలకు ఈ కథ చాలా భిన్నంగా వుంది." సుందరం.

"ఊహించి రాసే కథలకంటే నిజ జీవితంలోంచి పుట్టుకొచ్చే కథలు ఎప్పుడూ బాగానేవుంటాయ్" చక్రవర్తి రాజుని తట్టుకుంటూ అన్నాడు.

"ఈ మాసపత్రికలో – 'పల్లెకే పోదాం ఫలోఫలో!' కథ చదివావా?"

"లేదు. ఏమిటి విశేషం?" అంటూ ఆ పత్రిక సుందరం చేతిలోంచి తీసుకుని ఆ కథ వున్న పేజీ తీశాడు చక్రవర్తి.

"కథ చిన్నదే! చదివితే విశేషం నీకే తెలుస్తుంది." సుందరం అయిదు నిముషాల్లో కథ చదివేసిన చక్రవర్తికి భృకుటి ముడివడింది. కొన్ని క్షణాలు ఆశ్చర్యంలో కొట్టుకుపోయాడు.

త్రిశంకుస్వర్గం – పల్లెకే పోదాం ఫలోఫలో కథలు రెండయినా రాసేవిధానంలో మార్పున్నా సందేశం ఒక్కటే!

ఎంత యాదృచ్ఛికమైనా మరీ ఇంత దగ్గర పోలికలు వచ్చాయంటే ఒకరి కథనుమరొకరు 'కాపీ' చేశారని పాఠకులు దుమ్మెత్తిపోస్తే వాళ్ళను తప్పు పట్టలేం. ఒకేసారి రెండుకథలూ అచ్చయ్యాయి కాబట్టి కొంతవరకూ నయం!

ఈ రచయిత ఎవరు చెప్మా?... యూకలిప్టస్!...

## జాతకం



"మీ జాతకం అద్భుతంగా వుంది. నూరేళ్ళ ఆయుష్షు బ్రహ్మాండంగా వుంది" చెప్పాడు జ్యోతిష్కుడు సాంబమూర్తితో.

"ఇది చూడండి. మా ఆవిడ జాతకం. ఎలా వుందో చెప్పండి" అడిగాడు సాంబమూర్తి.

"బ్రహ్మాండంగా వుంది. నూరేళ్ళ ఆయుష్షు. లేకపోతే అతి త్వరలోనే వైధవ్యం ప్రాప్తిస్తుంది" చెప్పాడు జ్యోతిష్కుడు.

వై.రాజశేఖర్ (విజయనగరం)

ఈ మధ్య చక్రవర్తి పేరతో చాలాకథలు వచ్చాయ్ పత్రికల్లో.

'కల్లాకపోదాం చలో చలో' కథ అతి వాస్తవంగా వుంది....చక్రవర్తి ఆలోచనలు ఆ కోవలోవుండటం వల్ల అంతవరకూ ఓ మంచికథ రాశానన్న సంతృప్తి తనలో మటు మాయమైపోయింది. "అదిరా విషయం! పాఠకులు తప్పనిసరిగా ఈ విషయాన్ని సంపాదకుల దృష్టికి తీసుకువెళ్తారు గన్క సమాధానం రెడీగా వుంచుకో. వాక్యాన్ని మనంది వస్తాను." అంటూ మందరం వెళ్లిపోయాడు.

'కథల ప్రచురణ ముందు వెనుక అవ లేదు గన్క మనేం వర్లేదు' — స్వగతంలా అనుకున్నాడు చక్రవర్తి.

* * *

రచయితల సభాకార్యక్రమాలు ప్రారంభం కాలేదింకా.

రచయితలు — రచయిత్రులు గుంపులు గుంపులుగా విల్చిని పోలుబయిట్ల ఇష్టాగోష్ఠిలా కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఇదివరకే పరిచయంవున్న వాళ్లు 'హల్లో' అంటే 'హల్లో' అనుకోడం పరిచయంలేనివాళ్ళు పరిచయాలు చేసుకోడం జరుగుతోంది. "మూర్తిగారూ! వీరిని మీకు తెలిదు కదూ? వీరుజగన్నాథంగారు. వీరికథలు — నవలలు చాలా వచ్చాయ్." అంటూ ఆ మూర్తిని జన్నాథంకి పరిచయం చేస్తున్నారు.

"హల్లో చక్రవర్తిగారూ! ఫలానిక వీ మూర్తిగారు — వీరు జగన్నాథంగారు"

"వెరీగ్లాడ్ టూ మీట్ యూ" చేతు లుపుకుంటూ — పరస్పరాభి ఒకర్నొకరు పలకరించుకుంటున్నారు.

చక్రవర్తి వాళ్ళతో కలుస్తో వద్దాడు.

"శ్రీధర్‌గారూ! వీరు 'యూకలిప్టస్' గారు. మంచి కథకులేగాని కేవలం పుస్తకాల్లో మాత్రమే రచయితగా కనిపిస్తారు. నిజజీవితంలో మాత్రం తను రచయితనని ఎవరికీ చెప్పకోని మనస్తత్వం వీరిసొత్తు...

" అన్నపరిచయ వాక్యాలుకాస్త దూరంగా వున్న గుంపునుంచి వినబడ్డంతో చక్రవర్తి ఆసక్తిగా ఆవైపు తిరిగాడు.

సుమారు పదిమంది దాకా వున్నారు — ఆ గుంపులో.

'యూకలిప్టస్' పేరు వినగానే 'కల్లాక పోదాం చలో చలో' కథ గుర్తొచ్చింది చక్రవర్తికి.

అంతమందిలో 'యూకలిప్టస్' ఎవరు? వారిని కలిస్తే తమ కథలకు అంత దగ్గరపోలికలు ఎలా వచ్చాయ్? అన్న విషయం తెలుస్తుంది.

ఆ పత్రిక సంపాదకునికి తనెలాంటి సమాధానం ఇవ్వాల్సోకూడా తెల్చుకోడం జరుగుతుంది. ఇంతకీ ఆ పత్రిక సంపాదకుడు తనకు ఉత్తరం రాశాడో లేదో?..

యూకలిప్టస్ ఈ ఊరివాడుకాదు.